తూగుతూ.. తోలుతూ..

- జూలై నెలలో 1,708 డ్రంకెన్ డ్రైవ్ కేసులు
- 77 మందికి జైలు శిక్ష

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జూలై నెలలో డ్రంకెన్‌డ్రైవ్ కేసులు 1,708 నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 966 మంది నిందితులపై అభియోగాలు మోపుతూ న్యాయ స్థానంలో చార్జ్‌షీట్‌ను వేయగా వారు నేరాన్ని ఒప్పుకున్నారని తెలిపారు. ఇందులో 77 కేసులలో జైలు శిక్ష విధించగా మిగతా కేసులలో జరిమానాలు విధించిన తర్వాత వాహనం నడిపిన డ్రైవర్, డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయమని ఆర్టీఏ అధికారులకు కోరామన్నారు. జూలై నెలలో మొత్తం 62 డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. వాహనదారులు ఎవరైనా మద్యం తాగిన తర్వాత వాహనాలు నడపరాదని తెలిపారు.

కంగ్రాట్స్..!

9 మంది కానిస్టేబుళ్లకు ప్రమోషన్

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 9 మంది కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. పదోన్నతి లభించిన 9 మంది కానిస్టేబుళ్లు సీపీ సాయిచైతన్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత కొంతకాలంగా ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న కానిస్టేబుళ్లు హెడ్‌కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన హెడ్‌కానిస్టేబుళ్లను సీపీ సాయిచైతన్య అభినందించారు. ప్రమోషన్ పొందిన వారిలో సీహెచ్ రాములు, కిరణ్‌గౌడ్, కిషన్, అర్జున్, సత్‌పాల్‌సింగ్, టి.శ్రీనివాస్, సీనా, బి.శ్రీనివాస్, ఏ.కిష్టయ్య ఉన్నారు.



జిల్లా విద్యాశాఖ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ దృష్టి పెట్టింది. గతంలో విద్యాశాఖ అధికారిగా పనిచేసి ఇప్పుడు హైదరాబాద్‌లో విధుల్లో ఉన్న అధికారిపై పలు అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఆరా తీశారు. విద్యాశాఖ కార్యాలయంలో ఉన్న ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లతో పాటు సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్, గతంలో జీసీడీవోగా పనిచేసిన అధికారిని పిలిచి విచారించారు. గతంలోనే డీఈవోపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు దృష్టి పెట్టగా ఆయన బదిలీపై వెళ్లడంతో ఆ విషయం మరుగున పడింది. ఈ నెల 31న సదరు అధికారి ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో మళ్లీ ఏసీబీ అధికారులు విచారణ చేపట్టడం జిల్లా విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది.

పాత అధికారిపై.. కొత్తగా ఆరా!

జిల్లా విద్యాశాఖపై దృష్టిసారించిన ఏసీబీ



- నలుగురు సిబ్బందిని విచారించిన అధికారులు
- నగర కార్యాలయంలో వారిపై ప్రశ్నల వర్షం
- లిఖిత పూర్వకంగా వివరాల సేకరణ
- రెండు రోజులుగా కొనసాగిన ప్రక్రియ
- గత విద్యాశాఖ అధికారి హయాంలో జరిగిన అవినీతిపై ఆరా
- చర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థి సంఘ నాయకులు

నిజామాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గతంలో డీఈవోగా పనిచేసిన సమయంలో వచ్చిన అవినీతి ఆరోపణలపై ఏసీబీ అధికారులు తాజాగా రంగంలోకి దిగారు. ఇదివరకే ఫిర్యాదులు రాగా ఇటీవల మళ్లీ ఆ పరంపర కొనసాగంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రంగంలోకి వివరాలు సేకరిస్తున్నారు. ముఖ్యంగా సమగ్ర శిక్షా అభియాన్‌లో ఇన్‌చార్జి ఎఫ్ఏవోగా, జీసీడీవోగా పనిచేసి ఇప్పుడు మోపాల్ మండలంలో ఓ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిపై అనేక అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు స్వయంగా కార్యాలయానికి పిలిచి విచారించినట్లు సమాచారం. గత డీఈవో పనిచేసిన కాలంలో ఆయన చేసిన అవినీతిలో మీకేమైనా భాగస్వామ్యం ఉందా అని లిఖిత పూర్వకంగా లెటర్‌ను ఏసీబీ అధికారులు తీసుకున్నట్లు తెలిసింది.

విద్యాశాఖపై అనేక ఆరోపణలు..

జిల్లా విద్యాశాఖ కార్యాలయంపై గతం నుంచి అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. డబ్బులు ఇస్తేగాని ఫైళ్లు కదలని పరిస్థితి విద్యాశాఖలో ఉంది. అనేక అవినీతి ఆరోపణలపై గతంలో పనిచేసిన విద్యాశాఖ అధికారులపై విచారణలు సైతం జరిగిన ఘటనలు ఉన్నాయి. గతంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన దుర్గాప్రసాద్ హయాంలో అనేక అవినీతి ఆరోపణలు ఉండటంతో గతంలోనే ఏసీబీ అధికారులు విద్యాశాఖపై దృష్టి పెట్టినట్లు వార్తలు వచ్చాయి. విదేశాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు ఎన్‌వోసీలు ఇచ్చిన విషయంతో పాటు ప్రైవేటు పాఠశాలలకు రెన్యూవల్ విషయంలో డబ్బులు వసూలు చేసిన అంశంపై సదరు సీనియర్ అసిస్టెంట్‌కు ఏసీబీ అధికారులు వివరాలు అడిగినట్లు గతంలో ప్రచారం జరిగింది. అవినీతి ఆరోపణలు, ఉపాధ్యాయ సంఘాల ఫిర్యాదుల నేపథ్యంలో అప్పటి డీఈవోను బదిలీ చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న డీఈవో నిక్కచ్చిగా వ్యవహరిస్తారనే పేరు ఉన్నప్పటికి కిందిస్థాయి సిబ్బంది మాత్రం మామూళ్లు లేనిదే ఫైళ్లు ముట్టరనే అపవాదు జిల్లా విద్యాశాఖలో ఉంది. ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చిన, విదేశాలకు వెళ్లి వచ్చిన క్లియరెన్స్ చేసే విషయంలో సంబంధిత సెక్షన్ అధికారులు చేయి తడపనిదే పనిచేయని పరిస్థితి విద్యాశాఖలో ఉంది. జిల్లా అధికారి నిజాయితీగా ఉన్న కిందిస్థాయి సిబ్బంది అవినీతికి పాల్పడుతుండటంతో విద్యాశాఖ ప్రతిష్ట దెబ్బతింటుంది.

గత జీసీడీవో పై విచారణ జరిగేనా..

సర్వశిక్ష అభియాన్‌లో ఇంచార్జ్ ఎఫ్ఏవోగా పనిచేస్తూ కేజీబీవీలు, మోడల్ స్కూళ్లకు సెక్టోరియల్ అధికారిగా పనిచేసిన జీసీడీవో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు గతంలో ఉపాధ్యాయ సంఘాలతో పాటు విద్యార్థి సంఘాలు అనేక ఫిర్యాదులు చేశాయి. సదరు అధికారిని అప్పట్లో పనిచేసిన డీఈవోకు సన్నిహితంగా ఉంటూ అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు సైతం వచ్చాయి. సదరు అధికారిని అప్పటి డీఈవో పేరును వాడుకొని సొంతింటి నిర్మాణంతో పాటు అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఉపాధ్యాయ సంఘాలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాయి.

మిగతా 8వ పేజీలో...

'ఇందిరమ్మ' లబ్ధిదారులకు

లక్ష్మీ కటాక్షం

- సెర్ప్, మెప్మా ద్వారా రూ. 50.95 కోట్ల రుణాలు
- లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తిచేసుకోవాలి
- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక తోడ్పాటు అందజేస్తామని టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులకు జిల్లా గ్రామాభివృద్ధి సంస్థ, మెప్మా ద్వారా విరివిగా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 4,348మంది లబ్ధిదా రులకు రూ.50.95కోట్ల రుణాలు మంజూరు చేశామని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 3,916మందికి రూ.46.59కోట్లు, మెప్మా ద్వారా 432మందికి రూ.4.36కోట్లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం మంజూరు చేశామని తెలిపారు. లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని కలెక్టర్ కోరారు.

అపశ్రుతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి
- ఆర్మూర్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

ఆర్మూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): వినాయక ప్రతిమల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశ్రుతులకు తావులేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. గురువారంఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద వినాయక ప్రతిమల నిమజ్జనానికి చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. జాతీయ రహదారిని నుంచి చెరువు వరకు గల రోడ్డును, విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశంలోని వసతులను పరిశీలించారు. గుంతల పడ్డ రోడ్లకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. భారీ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి క్రేన్‌లను అందుబాటులో ఉంచాలని మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. నిమజ్జన ప్రదేశంలోని హైటెన్షన్ లైన్ విద్యుత్ స్తంభాలను తొలగించి సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్, రోడ్డు ప్రమాదాలు చెరువులో పడి గల్లంతు కావడం లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. మున్సిపల్, ఆర్అండ్‌బీ, పోలీస్, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలన్ని సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా, ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



ఆర్మూర్‌లో నిమజ్జనం ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఐటీఐ, ఏటీసీల్లో ప్రవేశాలను పెంచాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అడిషనల్ కలెక్టర్

- అదనపు కలెక్టర్ అంకిత్

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లలో యువత ప్రవేశాలు పొంది ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఐటీఐ కళాశాలల ప్రిన్సిపాళ్లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈనెల 28వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నందున అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీవో సాయాగౌడ్, డీఐఈవో రవికుమార్‌కు సూచించారు. ఐటీఐ ట్రేడ్స్‌తో పాటు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయా కోర్సుల ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ బాలుర ఐటీఐ ప్రిన్సిపాల్ యాదగిరి, బోధన్ ఐటీఐ ప్రిన్సిపాల్ శాంతారామ్, కమ్మర్‌పల్లి ఐటీఐ ప్రిన్సిపాల్ కోటిరెడ్డి, భీంగల్ ఐటీఐ సీనియర్ అసిస్టెంట్ దామోదర చారి, ఏటీవో సీహెచ్ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రేకుల్లేని అవినీతి..

- ఏసీబీ వలలో ఆర్మూర్ ఎంవీఐ వివేకానంద రెడ్డి
- రూ. 25వేలు లంచం తీసుకుంటూ చిక్కిన అధికారి



ఏసీబీకి పట్టుబడిన ఎంవీఐ వివేకానంద రెడ్డి, ప్రైవేటు డ్రైవర్

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గుర్రం వివేకానంద రెడ్డి రూ. 25వేలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీకి పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి వాహనాల డీలర్ షిప్ తీసుకుని ఆర్మూర్‌లో షోరూం పెట్టాలనుకున్నాడు. దీని కోసం డీలర్‌షిప్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కావాలని ఆర్మూర్ ఎంవీఐని సంప్రదించాడు. సుమారు 15 రోజుల నుంచి తిరుగుతున్నా కార్యాలయం నుంచి సర్టిఫికెట్ రాలేదు. దీంతో ఎంవీఐ దగ్గర డ్రైవర్‌గా పనిచేసే ప్రైవేటు వ్యక్తి తిరుపతిని సంప్రదించాడు. ఆయన సార్ రూ. 25వేలు అడిగారని, డబ్బులు ఇస్తే పని అవుతుందని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు గురువారం డ్రైవర్ తిరుపతికి ఫోన్ చేసి డబ్బు తీసుకుని వచ్చామని చెప్పారు. కార్యాలయం బయట ఒక చోట కలిసి వారి వద్ద నుంచి తిరుపతి డబ్బు తీసుకున్నాడు. ఆ డబ్బును నేరుగా కార్యాలయంలోకి వెళ్లి ఎంవీఐ చాంబర్‌లో విధుల్లో ఉన్న వివేకానంద రెడ్డికి ఇచ్చాడు. వాటిని వివేకానంద రెడ్డి తీసుకోగానే అప్పటికే మాటు వేసి ఉన్న ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డబ్బును స్వాధీనం చేసుకుని ఎంవీఐ వివేకానంద రెడ్డితో పాటు ప్రైవేటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసి నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు.



రెచ్చిపోతున్న మిర్చి గ్యాంగ్

- సరిహద్దుల్లో జోరుగా జూదం
- మహారాష్ట్ర పంట పొలాల్లో పేకాట అడ్డాలు
- నిఘా పెరగడంతో పొరుగు రాష్ట్రంలో దందా
- గుట్టుచప్పుడు కాకుండా నిర్వహణ

బోధన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పేకాటరాయుళ్లు రోజుకో రూటును మారుస్తున్నారు. ఇటీవల పేకాట అడ్డాలపై వరుసదాడులు జిల్లాలో పోలీసులు కొనసాగిస్తుండడంతో అప్రమత్తమైన పేకాట గ్యాంగులు తమ అడ్డాలను మారుస్తున్నాయి. బోధన్ డివిజన్ పరిధిలో పేకాట నిర్వహణలో మిర్చి గ్యాంగ్ ది ఏళ్ల తరబడిగా ప్రత్యేకమైన పేరు ఉంది. అటు పోలీసులకు ఇటు పేకాటరాయుళ్లకు మిర్చిగ్యాంగ్ అందించే సేవలు వారి నిర్వహణకు అడ్డు అదుపు లేకుండా సహకరిస్తూ వస్తున్నాయి. మిర్చిగ్యాంగ్ రుద్రూర్, వర్ని కేంద్రంగా ఏళ్ల తరబడిగా పేకాట అడ్డాలను నిర్వహిస్తోంది. ఇటీవల కాలంలో జిల్లా పోలీస్ బాస్ పేకాట పట్ల కఠినంగా వ్యవహరిస్తుండడంతో పేకాట గ్యాంగులు తమ రూటును మార్చాయి. ఇందులో భాగంగా మిర్చిగ్యాంగ్ తమ పేకాట అడ్డాను మహా రాష్ట్ర సరిహద్దుల్లోకి మార్చింది. పోతంగల్ మండల కేంద్రానికి అర కిలో మీటర్ దూరంలోని మంజీరాకు రెండో వైపు మహారాష్ట్ర సరిహద్దు ఉంది. సాలూర మంజీర సరిహద్దులోనే మహారాష్ట్ర ఉంది. మహారాష్ట్ర సరిహద్దుల్లో పేకాట అడ్డాలను మిర్చిగ్యాంగ్ ఏర్పాటు చేసింది. మంజీరాకు ఒకవైపు తెలంగాణ సరిహద్దులో పోతంగల్ ఉండగా రెండో వైపు సాంగ్వి గ్రామ శివారు ఉంది. సాంగ్వి శివారులో పంట పొలాలలో పెద్ద ఎత్తున రేకుల షెడ్డును ఏర్పాటు చేసి మిర్చిగ్యాంగ్ తమ పేకాట అడ్డాలను నిర్వహిస్తోంది. సాలూర మంజీర సరిహద్దులో ఉన్న పంట పొలాల్లో ప్లాస్టిక్ గుడారాలు ఏర్పాటు చేసి పేకాట అడ్డాలను నిర్వహిస్తున్నారు. పేరుకు మహారాష్ట్ర సరిహద్దు అయినప్పటికీ

మిగతా 8వ పేజీలో...

పేకాట స్థావరంపై దాడి

11మంది అరెస్ట్ ● 3,220 నగదు స్వాధీనం

రెంజల్: మండలంలోని కందకుర్తి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 11మందిని అదుపులోకి తీసుకుని రూ. 3,220 నగదును స్వాధీనం చేసుకున్నామని కేసు నమోదు చేశామని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

జూదరులు అరెస్టు..

డొంకేశ్వర్: మండలంలోని నూత్‌పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 9 మందిని గురువారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.39100 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు. గణపతి మండపాల వద్ద ఎవరైనా పేకాట ఆడినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



శోభాయాత్ర దారి పరిశీలన

- పలు సూచనలు చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలో వినాయకుడి ఉత్సవాలు, శోభాయాత్ర దారిని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ గురువారం పరిశీలించారు. శోభాయాత్ర ప్రారంభమయ్యే దుబ్బ చౌరస్తాలోగల బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి సమస్యాత్మక ప్రాంతాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. వినాయక్‌నగర్ గణేష్ నిమజ్జనం చేసే బావిని అధికారులతో పరిశీలించారు. విద్యుత్, పోలీస్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వినాయక ఉత్సవ ఊరేగింపులో విద్యుత్ తీగలు ఉత్సవ విగ్రహాలకు

మిగతా 8వ పేజీలో...

బదిలీకి బ్రేక్..

ఆగిన నగర పాలక సంస్థ కమిషనర్ బదిలీ

దిలీప్‌కుమార్ నగరాభివృద్ధికి పాటుపడుతున్నారని పలువురి కితాబు



నగర కమిషనర్ దిలీప్‌కుమార్

నిజామాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ బదిలీకి బ్రేక్ పడింది. బుధవారం రాత్రి కమిషనర్ దిలీప్‌కుమార్‌ను ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఆయన స్థానంలో యాదగిరిరావును నియమిస్తూ సీడీఎంఏ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పది నెలల క్రితమే నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్‌గా వచ్చిన దిలీప్‌కుమార్‌ను ఆకస్మికంగా బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఐఏఎస్ కేడర్‌కు దిలీప్‌కుమార్ ఎంపికయ్యారని ప్రచారం కాగా, ఆయనను బదిలీ చేయడం అధికార పార్టీ నాయకులకు ఆశ్చర్యం కలిగించింది. నగరాభివృద్ధికి పాటుపడుగు, నిత్యం అప్రత్తంగా ఉండే అధికారిని ఆకస్మికంగా బదిలీ చేయడం అధికార పార్టీ నేతలకు రుచించలేదు. ఈ విషయన్నా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా నాయకులకు సమాచారం లేకుండా ముఖ్యమైన నిజామాబాద్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఇతరులను

మిగతా 8వ పేజీలో...

వర్షాకాలం విద్యుత్‌తో జర పైలం

- పల్లెబాటలో డీఈ రమేష్

ధర్పల్లి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం కావడంతో రైతులు, వినియోగదారులు విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలని డీఈ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని రామడుగు గ్రామంలో వినియోగదారులు, విద్యుత్ సిబ్బందితో కలిసి ఆయన పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులు తమ పంట పొలాల్లో గల వ్యవసాయ బోరు పంప్ వద్ద ఫీజ్ పోయిన సొంతంగా బిగించుకుంటారని, ఇది చాలా ప్రమాదకరం అన్నారు. నాణ్యమైన కెపాసిటర్ల వల్ల విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నాగేశ్వర్‌రావు, గౌతం, రవీందర్, మనసు, రైతులు రంజిత్‌రెడ్డి, నవీన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

●ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): గణనాథుల నిమజ్జనానికి పకడ్బందిగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అబిజాన్ మాల్వియా, తహసీల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ రాజు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, భరత్, యుగేందర్; వేణు, మామిడిపల్లి చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఆర్థిక సాయం

డొంకేశ్వర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు ఆర్థికంగా వెనుకబడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు కట్టుకునేందుకు రూ. ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందని డొంకేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి అన్నారు. డొంకేశ్వర్ కేంద్రంలోని సొంటకి శోభ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు హరిదాస్, అశోక్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

స్నేహకు ఉస్మానియ డాక్టరేట్


అవార్డును అందుకుంటున్న స్నేహ

వేల్పూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన తలారి స్నేహకు కమ్యూనికేషన్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఉస్మానియ యూనివర్సిటి 84 వ స్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు పొందారు. ఈ కార్యక్రమలో ఇస్రో చైర్మన్ నారాయణన్, వైస్ చాన్సలర్ కుమార్‌లు ఉన్నారు. తమ గ్రామానికి చెందిన తలారి స్నేహ డాక్టరేట్ అవార్డు పొందడం పట్ల మాజీ సర్పంచ్ సొడ ప్రేమలత రమేష్, మాజీ ఎంపీటీసీ సత్యంరెడ్డి, ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం అశోక్, విడిసి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

వంట మనిషి పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

భీమ్‌గల్ , ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో వంట చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి స్వామి తెలిపారు. వంట చేయుటలో అనుభవం ఉండి 7వ తరగతి పాస్ అయిన మహిళలు తమ ఆధార్‌కార్డు, రెండు ఫోటోలు జత చేసి ఈనెల 25 లోపు కస్తూర్బా గాంధీ పాఠశాలలో అందజేయాలన్నారు.

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

●పోచంపాడ్ గ్రామంలో విషాద చాయలు

మెండోర, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యవకుడు మృతి చెందిన ఘటన మండలంలోని పోచంపాడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అఖిల్(27) హైదరాబాద్‌లో మూవీకి సంబంధించిన ఆఫీస్‌లో పని చేస్తుండేవాడు. బుధవారం స్వగ్రామం పోచంపాడ్‌కు వచ్చాడు. వేకువ జామున పోచంపాడు ఎక్స్‌రోడ్డు నుంచి పోచంపాడ్ గ్రామానికి వెళ్లే మార్గంలో సాంఘిక సంక్షేమ పాఠశాల వద్ద అఖిల్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం చెట్టును ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. హైదరాబాద్ నుండి కుటుంబ సభ్యులతో, మిత్రులతో ఐదు నిమిషాలు కూడా గడపక ముందే రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో మిత్రులు, కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం


గోవింద్ (ఫైల్)

బాన్సువాడ రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపు శివారులో గురువారం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. సోమ్లానాయక్ తండాకు చెందిన వరుసకు అన్నదమ్ములైన రామావత్ గోవింద్(55), రామావత్ రాములు బాన్సువాడలోని వారాంతపు సంతకు ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. అ క్రమంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు మరో వాహనాన్ని తప్పించబోయి వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. దీంతో వాహనం నడుపుతున్న రమావత్ గోవింద్ అక్కడిక్కడే మృతిచెందాడు. వెనుక కూర్చున్న రాములుకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. గోవింద్ వ్యవసాయం చేస్తుండగా, ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.ఈ ప్రమాదంలో గోవింద్ మృతిచెందడంతో తాండాకు చెందిన స్థానికులు, బంధువులు ప్రమాద స్థలంలో రోడ్డుపై బైఠాయించారు. ధర్నా చేపట్టడంతో గంటపాటు వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. ప్రమాద స్థలం వద్ద మృతుడి కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. సంఘటన స్థలికి డీఎస్పీ విఠల్ రెడ్డి చేరుకుని ప్రమాద వివరాలు తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులను సముదాయించి ట్రాఫిక్ క్లీయర్ చేయించారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈత చెట్ల ధ్వంసం


ధ్వంసం చేసిన చెట్లు

రుద్రూరు, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి):రుద్రూర్ మండలం రాణంపల్లి గ్రామ శివారులోని చింత చెరువు కట్టపై నాటిన ఈత చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని గౌడ కులస్తులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో 60ఈత చెట్లను నాటారు. వాటిని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని అధికారులు స్పందించి చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒక్కరోజు జైలుశిక్ష

ధర్పల్లి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోగల తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఎస్సై కళ్యాణి ఆధ్వర్యంలో పోలీసులు డ్రంకన్‌డ్రైవ్ నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన నడిపల్లి రాజగంగారాం అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపగా గురువారం అతన్ని న్యాయస్థానం ముందు హాజరుపర్చగా ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు.

గీతకార్మికుడికి గాయాలు

సిరికొండ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కిన అట్టిమళ్ల శ్రీనివాస్‌గౌడ్ పై నుండి పడిపోవడంతో కాలు విరిగిపోయింది. సిరికొండ మండల కేంద్రానికి చెందిన అట్టిమళ్ల శ్రీనివాస్‌గౌడ్ గురువారం ఉదయం కల్లును దించి మళ్లీ గీయడానికి చెట్టు ఎక్కి జారీ పడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయన కాలు ఇరుగి పోవడంతో సహచర గీతా కార్మికులు,కుటుంబ సభ్యులు చికిత్సా చేయించడానికి నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. పేదవాడైన శ్రీనివాస్‌గౌడ్ గత ఏడాదిన్నర క్రితం కూడ చెట్టుపై నుండి పడిపోగా అప్పట్లో కూడ కాలు ఇరుగిపోయిందని సహచర గీతా కార్మికులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రోటరినగర్‌కు చెందిన నేముల రాజేశ్వర్ (17) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు 4వ టౌన్ ఎస్సై శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజేశ్వర్ ఇంటర్ చదవాలని తల్లిదండ్రులు ఒత్తిడి తేగా తనకు చదువు ఇష్టంలేని యువకుడు తెలిపినట్లు తెలుస్తుంది. ఈ విషయంలో తల్లిదండ్రులకు రాజేశ్వర్‌కు మధ్య వాగ్వివాదం జరగడంతో మనస్థాపనాకి గురైన రాజేశ్వర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

మెండోరా, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలో పోచంపాడు గోదావరి నది ఒడ్డున గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై సుహాసిని గురువారం తెలిపారు.మహిళకు వయస్సు సుమారు 38 వరకు ఉండొచ్చని తెలిపారు.

పారిశుధ్యనిర్వాహనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే

కఠిన చర్యలు

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్
- ఆంధ్రజ్యోతి కథనానికి కదిలిన కలెక్టర్
- మొదటగా పాతపట్టణం నుంచి కొత్తపట్టణంలోకి రాక



కమీషనర్‌కు సూచిస్తున్న కలెక్టర్

కామారెడ్డిటౌన్, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యనిర్వాహనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు.కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పాత పట్టణంలో పారిశుధ్యలోపం, వార్డు ఆఫీసర్‌ల నిర్లక్ష్యవైఖరీ, ఎస్ఐ, కమీషనర్‌ల పర్యవేక్షణలోపంపై గురువారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన.. పాతపట్టణాన్ని పట్టించుకునేదే వరూ...అనే కథనానికి కలెక్టర్ కదలివచ్చారు.శివారు ప్రాంతాలైన ఇందిరానగర్, రాజీవ్‌నగర్, రామారెడ్డి రోడ్డు మీదుగా కలెక్టర్ పర్యటన చేపట్టి కొత్త పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చేరుకుని పారిశుధ్య పనులు పరిశీలించారు.అక్కడ పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న అధికారులను,సిబ్బందిని పనుల తీరుపై ఆరాతీశారు. అయితే కలెక్టర్ పర్యటన విషయాన్ని తెలుసుకున్న కమీషనర్, అధికారులు అప్రమత్తం అయ్యారు. ఉదయమే ఆయా ప్రాంతాల్లో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ పర్వేజ్ పర్యవేక్షణలో చెత్తచెదారన్ని లేకుండా శుభ్రపరిచారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వర్షాలు కురిసిన అనంతరం వాన నీరు నిలిచి ఉండి ఆ నీటిలో దోమ లు గుడ్లు పెట్టి అధికంగా వృద్దిచెందాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని,నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని,డ్రైడేను రెగ్యులర్‌గా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా వ నమహోత్సవంలో కామారెడ్డి మున్సిపాలిటికి నిర్దేశించిన 2లక్షల మొక్కలను నెల చివరిలోగా నాటి జి యోట్యాగింగ్ చేసి ఆన్‌లైన్‌లో వివరాలను నమోదుచేయాలన్నారు. పట్టణంలో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు_లు చేయించాలని మున్సిపల్ కమీషనర్ రాజేందర్‌రెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ పంట సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

● జిల్లా వ్యవసాయాధికారి మేకల గోవింద్


గోదాం తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

ఆర్మూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ పంట సాగుచేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సహాన్ని అందిస్తోందని జిల్లా వ్యవసాయాధికారి మేకల గోవింద్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారి మేకల గోవింద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగుకు సబ్సిడీలతో ప్రోత్సహాన్ని అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ విజయలక్ష్మీ, ఏవో హరికృష్ణ, సొసైటీ చైర్మన్ కాపెల్లి చిన్నముత్తెన్న, ఏఈవో అనూష, సీఈవో రాజేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

ఆలూర్ :

మిర్దాపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆయిల్‌పామ్ పంట సాగు పై వ్యవసాయాధికారిని సంధ్యరాణి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్, ఏఈవో రమ్య పాల్గొన్నారు.

ఎంఈవో జన్మదిన వేడుకలు

ఆలూర్ , ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో నరేందర్ జన్మదిన వేడుకలు గురువారం విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో కేక్‌కట్ చేసి విద్యార్థులకు పంచారు. విద్యార్థులు తమ చిరుకానుకను ఎంఈవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలకు ఫీజియోథెరాపి

మోర్తాడ్ , ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని భవిత ప్రత్యేకా అవసరాలు గల విద్యావనరుల కేంద్రంలో ఫీజియోథెరాపీ నిర్ధారణ శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో వైద్యులు డాక్టర్ అఖిల దివ్యాంగులైన పిల్లలను గుర్తించి వారికి వ్యాయమం, ఫీజియోథెరాపీ చేయించారు.ఈ కార్యక్రమంలో ఫీజీయోథెరపిస్ట్ అఖిల, ప్రేమ స్వరూప, దివ్యాంగుల తల్లిదండ్రులు, ఎంఈవో సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

ముప్కాల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): హైదారబాద్‌లోని ఇందిరా పార్కులో 23న నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ ఉమ్మడి బాల్కొండ మండల అధ్యక్షుడు ఒడ్లాల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ పోరాట కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నాను విజయంతం చేయాలని కోరారు.

భీమ్‌గల్ : మహాధర్నా ను విజయవంతం చేయాలని డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గట్టు ఈశ్వర్ పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ధర్నా పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ భీమ్‌గల్ మండల అధ్యక్షుడు బల్లెం జాన్ విల్సన్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు ఈశ్వర్, మహిళా అధ్యక్షురాలు సంగీత, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నర్సారెడ్డి

వేల్పూర్ , ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి అన్నారు. గురువారం వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మం డల గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు అందజేత

వేల్పూర్ , ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పడిగెల గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో 150 ఐడి కార్డులు, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జక్కుల రాధాకృష్ణ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు రాధాకృష్ణ, సభ్యులు శ్రీకాంత్, రోటరి క్లబ్ సభ్యులు వి. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

కోటగిరి,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలో భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల బీజేపీ అధ్యక్షులు హన్మాండ్లు డిమాండ్ చేశారు. పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. మరో వైపు గ్రామాలలో భారీ వర్షాలకు ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, 24గంటల వైద్య సేవలు అందించాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య సమస్యను పరిష్కరించడంతో పాటు తాగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకాగౌడ్, మక్కన్న, సాయిలు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నవీపేట,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): మండలంలోని అభంగపట్నంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన పీ.మహేష్ అనే యువకుడు నవీపేట నుండి అభంగపట్నం వైపు బైక్‌పై రాగా హైదరాబాద్ నుండి బాసరకు వెళ్తున్న కారు బైక్‌ను ఢీకొనడంతో మహేష్ కాలికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. వెంటనే బాధితుడిని 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఎస్ఐ తిరుపతిని వివరణ కోరగా తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి


ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవీపేట, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేటు ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుచి, శుభ్రత పాటించడంతో పాటు మంచి ఆహారం తీసుకోవడంపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి సెవన్త్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ కేపీ సత్యనారాయణ, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ కేశ మేఘరాజ్, రాపోలు సుధాకర్, పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. అనంతరం పలువురు స్థానిక బీజేపీ కార్యకర్తల ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే తేనీటిని స్వీకరించారు. ఎమ్మెల్యేను మండల బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు.

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

మెండోర, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తల్లిదండ్రులు కన్నా ఆశయాలను నెరవేర్చాలని ఎస్సై సుహాసిని అన్నారు. గురువారం మండలంలోని బుస్సాపూర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన టిఎల్ఎం మేళలో విద్యార్థులు పాల్గొని పలు ప్రదర్శనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శమంత, రమేష్, సుప్రియ, పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ పోస్టుకు దరఖాస్తులు

ముప్కాల్ , ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో వృక్షశాస్త్రం బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వృక్షశాస్త్రంలో పీజీ పూర్తి చేసి అనుభవం ఉన్న అభ్యార్థులు ఈ నెల 23వ తేదీ లోగా సంప్రదించాలని కోరారు.

ఘనంగా తీజ్ పండుగ

జక్రాన్‌పల్లి , ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివేక్‌నగర్ తండాలో గురువారం తీజ్ పండుగను మహిళలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జితేందర్‌నాయక్, తండా పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.


పొతంగల్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

కోటగిరి,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చురుకుగా కొనసాగుతుంది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గురువారం ఓ ఇంటి నిర్మాణానికి యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభినవ్, దత్తు, ఉదయ్, సంజు పటేల్, పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్ పాల్గొన్నారు.

మార్కెట్ స్థలంలో సదుపాయలు కల్పించాలి

నవీపేట, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): నవీపేటలో ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంత, శనివారం జరిగే మేకల సంత స్థలంలో మౌలిక సదుపాయలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం ఆయన నవీపేట మార్కెట్ స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల భారీ వర్షాలు కురియడంతో సంత బురదమయంగా మారిందని నవీపేట సంత స్థలాన్ని సీసీ మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాయక్‌వాడి శ్రీనివాస్, దేవేందర్ సింగ్, వసంత్, మహబూబ్, అంజనేయులు, సావిత్రి పాల్గొన్నారు.

పండుగులు ప్రశాంతగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న ఏసీపీ

బోధన్/ సాలూర, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరు కలిసిమెలిసి మత సామరస్యానికి అతీతంగా పండుగలు జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. .ఈ కార్యక్రమంలో బోధ న్ సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాసుల శ్రీనివాస్, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, హనుమాన్ మం దిరం చైర్మన్ గుండెటి శంకర్, ప్రదీప్ గుప్తా, బీర్కూర్ బుజ్జి, గుమ్ముల అశోక్ రెడ్డి, రుద్ర సత్యనారాయణ, బెంజరి గంగారాం, ట్రాన్స్‌కో ఏఈ నాయిని కృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ కళ్యాణ్, నక్క లింగారెడ్డి, పట్టణ సీఐ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ లెర్నింగ్ మెటీరియల్ మేళా

భీమ్‌గల్ రూరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం టీచర్ లెర్నింగ్ మెటీరియల్ మేళా ను మండల విద్యాధికారి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షీటీమ్‌పై విద్యార్థులకు అవగాహన

రెంజల్, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షీటీమ్‌పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో అంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో షీటీమ్ ఇన్‌చార్జి ఆశన్న, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

పుకార్లను నమ్మవద్దు

బోధన్, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): ప్రజలు పుకార్లు నమ్మవద్దని ఫారెస్ట్ సెక్షన్ బోధన్ ఆఫీసర్ చంద్రప్రకాష్ అన్నారు. గురువారం బోధన్ మండలంలోని తగ్గెల్లి గ్రామ శివారులలో వారు పరిశీలించారు.ఆయన వెంట అటవీశాఖ సిబ్బంది రమేష్, నాగేశ్వర్ గౌడ్, సిబ్బంది తదితరులున్నారు.

డీజేలకు అనుమతులు లేదు

వర్ని, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని వర్ని ఎస్సై మహేష్ స్పష్టంచేశారు. విగ్రహాల ఏర్పాటు కోసం ఎవరైనా బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

108 సిబ్బంది సకాలంలో స్పందించాలి

● డిప్యూటీ జిల్లా వైద్యాధికారి రమేష్

భీమ్‌గల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రమాద బాధితులకు 108 సిబ్బంది సకాలంలో స్పందించాలని డిప్యూటి జిల్లా వైద్యాధికారి రమేస్ ఆదేశించారు. గురువారం పట్టణ కేంద్రంలోని 108 వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులు అందించిన సమాచారం ప్రకారం వెంటనే స్పందించి కావాల్సిన సేవలను అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అజయ్ పవర్, 108 సిబ్బంది ఉన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

నవీపేట, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లింగమయ్య గుట్ట శివాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాస శివరాత్రి సందర్భంగా అలయంలో ప్రత్యేక పూజలు, అష్టలక్ష్మి పూజలు, సామూహిక కుంకుమార్చన, యజ్ఞం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు శ్రీ సిద్దేశ్వర మహరాజ్, భక్తులు పాల్గొన్నారు.

శోభాయాత్ర రూట్ పరిశీలన

బోధన్, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గణేష్ నిమజ్జన రూట్‌తో పాటు నిమజ్జన ప్రదేశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.కమిషనర్ జాదవ్ కృష్ణ, ఆర్డీవో సీసీ వినోద్, మున్సిపల్ ఏఈ ముఖ్తార్, రఫీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

23న మందకృష్ణ మాదిగ రాక

బోధన్,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ డిమాండ్ చేశారు. గురువారం బోధన్ పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్ హౌస్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 23వ తేదిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బోధన్ పట్టణంలోని ఆయేషా గార్డెన్‌కు ఉదయం 11గంటలకు వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లస్సింగారి భూమయ్య, కొడాలి స్వామి, కనక ప్రమోద్, తాడెం అబ్బయ్య, కృష్ణవేణి, యమున, ప్రవీణ్ మాదిగ, బండారి పోశెట్టి, గంధమాల చంద్రయ్య, ఆకారం రమేష్, స్వప్న, కిన్నెర మోహన్, యాదవ రావు, గైని రవి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

బోధన్,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుధ్య పనులను చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా బోధన్ డివిజన్ సహయ కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని వార్డులలో డ్రైనేజీలను, మురికి కాలువలను శుభ్రం చేసి ఈగలు, దోమలు వ్యాధులను అరికట్టాలని ఆయన కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు పడాల శంకర్, సీతారాం, బి.నాగమణి, నాగేశ్వర్, పీపోశెట్టి, నాగేష్, లలిత, లక్ష్మి, లాలయ్య, నాగమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న జాదవ్ కృష

కల్వర్టు పనులను పూర్తి చేస్తాం

● మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ

బోధన్,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో నెలకొన్న ప్రజల సమస్యల దృష్ట్యా పట్టణంలోని వివిధ వార్డులలో చేపట్టిన కల్వర్టు పనులను త్వరగా పూర్తి చేస్తామని బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ చౌరస్తా నుండి తట్టికోట రోడ్డులో గల కల్వర్టు పనులను అధికారులు, నాయకులతో కలిసి పర్యవేక్షించారు. కల్వర్టుపై స్లాబ్ పనులు కొనసాగుతున్నాయని త్వరలో ఈ రోడ్డు గుండా ప్రజలు ప్రయాణం చేయవచ్చన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పట్టణంలో నెలకొన్న అన్ని గుంతలను పూడ్చివేస్తున్నామని అలాగే కల్వర్టులతో పాటు అభివృద్ధి పనులను సైతం త్వరగా పూర్తి అయ్యేటట్లు పనులు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, మాజీ కౌన్సిలర్ దాము, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


కృష్ణాష్టమి వేడుకల దృశ్యం

బోధన్, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఇందూర్ ప్రైమరీ స్కూల్‌లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు గోపికల వేషధారణలలో అందరిని ఆకట్టుకున్నారు. బృందావనం, శ్రీకృష్ణుడి విగ్రహం, ఇతర సెట్టింగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, ఇందూర్ విద్యాసంస్థల అధినేత కొడాలి కిషోర్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లులపై చర్యలు తీసుకోవాలి


వినతి ఇస్తున్న నాయకు

కోటగిరి, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): కోటగిరి నుండి ఎత్తొండ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు పక్కన నిర్మిస్తున్న రైస్‌మిల్లులపై చర్యలు తీసుకోవాలని బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు కోనేరు శశాంక్ డిమాండ్ చేశారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఈ విషయమై గురువారం తహసీల్దార్ గంగాధర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎత్తొండ రహదారిలో వాగు పక్కనే నిర్మిస్తున్న రైస్‌మిల్ రోడ్డుకు అనుకుని నిర్మిస్తున్నారన్నారు. రైస్‌మిల్ నిర్మాణం పూర్తయితే రైస్‌మిల్‌లకు వచ్చే లారీలు రోడ్డుపై నిలిపే అవకాశం ఉందన్నారు. లారీలను రోడ్డుపై నిలపడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే ఆస్కారం ఉందన్నారు. ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రైస్‌మిల్ నిర్మాణాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్, హరి, ప్రకాష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలకు సిద్ధంకండి



మాట్లాడుతున్న ప్రచారక్ ప్రభుకుమార్

నిజామాబాద్‌కల్చరల్,ఆగస్టు21 (ఆంధ్ర జ్యోతి): అనంత వాహినిగా ప్రవ హించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ధి ఉత్సవాలకు సిద్ధం కావాలని తెలం గాణ ఆర్‌ఎస్‌ఎస్ సహప్రాంత ప్రచారక్ ప్రభు కుమార్ పిలుపునిచ్చారు. గురువా రం జిల్లా కేంద్రంలోని బస్వా గార్డెన్‌లో నిర్వ హించిన ఆర్‌ఎస్‌ఎస్ విస్తృతస్థాయి కార్య కర్తల సమావేశంలో ఆయనముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. నాడు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలందరిని చైతన్య వంతు లను చేయడానికి ఏకత్రాటిపైకి తె చ్చేం దుకు ఏర్పాటు చేసిన అతిపెద్ద సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అని అ న్నారు. హెగ్డేవార్ తోపాటు పలువురు కలి సి సంస్థను ముందుకు తీసుకెళ్లారని అది భారత దేశంలో అనంత వాహినిగా ప్రవ హించే గంగగా హిందుత్వాన్ని నలువై పులా చాటించిందని అన్నారు. శతాబ్ది ఉ త్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పట్ట ణంలో 50బస్తీలలో వేడుకలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రా ష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు, నగరకార్యవాహ తదితరులు పాల్గొ న్నారు.

చదువుకుంటే జీవితంలో ఏదైనా సాధించొచ్చు

- పదో తరగతి , ఇంటర్ చదివే వీలు
- ఓపెన్ స్కూల్ విధానంలో అడ్మిషన్లు షురూ..
- ఉచిత పాఠ్య పుస్తకాలు సెలవు దినాల్లో తరగతులు


ఓపెన్ స్కూల్‌లో తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

ఎల్లారెడ్డి,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి):చదువుకుంటే జీవితంలోఏదైనాసా .ధించవచ్చు. చదువుప్రాధాన్యం ఒక్కమాటన చెప్పలేం.అయితే వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారికి ప్రభుత్వం మరో అవకా శం కల్పిస్తోంది.దూరవిద్య చదువుకునేందుకు సరైన అవకాశాలులేక పో వడం అర్ధాంతరంగా నిలిపివేసిన వా రికిఉద్యోగాల్లో పదోన్నతులకు ఉపయోగపడేలా తెలంగాణ ఓపెన్‌స్కూల్స్‌తో ఉన్నత చదువులకు బాటలు వేయవచ్చు. ఓపెన్‌స్కూల్ పదోతరగతి ఇంటర్ ప్రవే శాలకు తాజాగా నోటిఫికేషన్ విడుదల అయిఅడ్మిషన్లు కూడా జరుగు తున్నాయి.

● ఉమ్మడి జిల్లాలో 61 అధ్యయన కేంద్రాలు

ప్రభుత్వం ఓపెన్‌స్కూల్ విద్యను2008,2009లోఅందుబాటులోకి తెచ్చి ంది. ముందుగా పదోతరగతి చదివేందుకు మాత్రమే అవకాశం ఉండగా ఆతరువాత మంచి స్పందనరావడంతో 2010-11దూరవిద్యలో ఇంటర్‌ను చేర్చారు.అభ్యాసకుల కు మరింత మేలుచేయాలన్న ఉద్దేశంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 61అధ్యయన కేంద్రాలల్లో కొనసాగుతున్నాయి.

● రెగ్యులర్ విద్యతో సమానం

దూరవిద్యలో 10వ తరగతి ఇంటర్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వం రెగ్యులర్ విద్యతో సమానంగా గుర్తింపు ఇచ్చింది. పదోతరగతి ఇంటర్మీ డియట్ కోర్సులు అభ్యాసకులు వృత్తి విద్య కోర్సులు ఆప్షన్‌గా ఎంచుకో వచ్చు. ఇకఇంటర్ ఎంపీసీ,బైపీసీ,హెచ్‌ఈపీ, ఎంఈసీ కోర్సులు ఉంటా యి.ఇష్టమైన ఏసబ్జెక్టులోనైనా కోర్సుపూర్తి చేయవచ్చు.తెలుగు, ఇంగ్లీష్, హిందూ,ఉర్దూ మీడియాలలో ఏదైనా ఒక మీడియంలో చదవచ్చు. విషయాల ఎంపిక విషయంలో అభ్యాసకుడికి పూర్తిస్వేచ్ఛ ఉంటుం ది. అడ్మిషన్ పొందిన తరువాత ఐదు సంవత్సరాల తొమ్మిది పర్యాయాలు పరీక్షరాసేఅవకాశం ఉంటుంది. గురువిద్యపూర్తి చేసిన వారుఉన్నత వి ద్యఉద్యోగాలకు పొందడానికిఅర్హులు.మహిళలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనా రి టీ,దివ్యాం గులు,మాజీసైనికఉద్యోగుల పిల్లలకు ఫీజురాయితీ ఉంటుంది.

● అర్హులు ఎవరూ అంటే

దూరవిద్యకు 14ఏళ్లు నిండిన వారందరూ అర్హులే. 15 సంవత్సరాలు నిండి పదో తరగతి పూర్తయిన వారందరూ ఇంటర్ కోర్సు చదువుకునే అవకాశం ఉంటుంది.

● అడ్మిషన్ ఇలా...


ఓపెన్ స్కూల్ విధానంలో పది ఇంటర్ కోర్సుల్లో చేరేందుకు అడ్మిష న్లను ప్రారంభించింది. వచ్చే నెల సెప్టెంబరు 10వ తేది వరకు ప్రవేశ గడువు ఉంది. పదో తరగతి ఓసీ కేటాగిరిలో పురుషులకు అడ్మిషన్ ఫీజు 1400 చెల్లించాలి. మిగతా వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ పురుషులు మహిళలందరికీ రూ. వెయ్యి చెల్లించాలి. ప్రాస్పెక్టస్ ఫీజు రూ.150 అదనం, ఇంటర్‌లో ఓసీ కేటాగిరికి చెందిన వారైతే 1500లు, మిగతా వారు రూ. 1200, ప్రాస్పెక్టస్ ఫీజు రూ.300, ఆన్‌లైన్ ప్రవేశాలు పొందవచ్చు. తెలంగాణ ఓపెన్ స్కూల్ ఓఆర్‌జీ వెబ్‌సైట్ ద్వారా అడ్మిషన్ పొందాలి. అడ్మిషన్ ఫీజు ఆన్‌లైన్ ద్వారా చెల్లించి రషీదు అడ్మిసన్ ఫారం ప్రింట్‌తో పాటు కలిపి అధ్యాయ కేంద్రంలో సమర్పిస్తే సమాచారం మెసెస్ రూపంలో సెల్‌ఫోన్‌కు అందుతుంది.

● ఓపెన్ విద్య అందరికీ వరం

చదువు మధ్యలో మానేసిన వారికి దూర విద్య వరం లాంటిదని ఓపె న్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ తుల రవీందర్ తెలిపారు. ఓపెన్ విద్యకు సంబం దించిన సమాచారం కోసం ఫోన్ నెంబర్ 8008403518, 9849234696 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

నిజాంసాగర్‌కు తగ్గిన వరద

- కొనసాగుతున్న వరద
- మూసివేసిన ఏడు వరద గేట్లు
- 9 గేట్ల ద్వారా మంజీరానదిలోకి వరద


9 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

నిజాంసాగర్,ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు తగుముక్కం పట్టింది నీటిపారుదల శాఖ అధి కారులు 16 వరద గేట్లలో నుంచి 7 గేట్లను మూసివేశారు. 9 గంటల ద్వారా 37,291 క్యూసెక్కుల వరద నీటిని గురువారం మంజీరా నదిలోనికి వదిలే స్తూ ఉన్నారు. ఎక్కువ ప్రాంతం నుంచి 53477 వరద నీరు వస్తూనే ఉంది. ఈనెల 18వ తేదీ నుండి నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లు ద్వారా మం జీరా నదిలోనికి నీటిని వదులుతున్న విషయం పాఠకులకు విధితమే. గత నాలుగు రోజులుగా ప్రాజెక్టులోనికి భారీ వరద నీరు వచ్చి చేరడంతో నీటిపా రుదల శాఖ అధికారులు ప్రాజెక్టు 48 వరద గేట్ల నుండి 16 వరద గేట్లలెత్తి దిగువకు నీటిని వదిలారు. నాలుగు రోజులుగా ప్రాజెక్టును సంద ర్శకుల తాకిడి తండోపతండాలుగా వచ్చారు. ప్రాజెక్టులు నిండు జలాలతో కలకలలా డుతూ ఉంది. సందర్భంలో వరద గేట్ల ద్వారా వెళ్లే నీటిని ఆస్వాదిస్తూ కేరింతలు వేశారు. ప్రాజెక్టు పరిసరాల ప్రాంతాల్లో రైతులు ప్రజలు వనభోజ నాలు చేస్తూ గంగమ్మ తల్లికి మొక్కుబడులు చెల్లిస్తున్నారు. ప్రాజెక్టుపైన ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రాజెక్టు పైన సంద ర్శకులను నిషేధించారు. ఉదయం 10 గంటలకు వరకే సంద ర్శకులను నీటి ని ఆశీర్వదించేందుకు అనుమతిరిస్తున్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా

కేజీబీవీల్లో విద్యా బోధన


నాగిరెడ్డిపేట కేజీబీవీ పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న సుకన్య

నాగిరెడ్డిపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి):కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థినీలకు విద్యా బోధనను అందిస్తున్నా మని జిల్లా గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ అధికారిని సుకన్య తెలిపారు. ఆమె గురువారం నాగిరెడ్డిపేట కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడు తూ జిల్లాలో 19 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, అందులో 13 కళాశాలలు ఉన్నట్టు మొత్తం 5,800 మంది విద్యార్థినీలు విద్య బోధన సాగిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠ శాలలో 222 మంది విద్యార్థి నీలున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థినీలకు ఉత్తమమైన విద్యా బోధనను అందిస్తున్నామని ఆమె తెలిపారు . జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కొత్త మెనూ ప్రకారం విద్యా ర్థినీలకు భోజనాన్ని అందిస్తు న్నామన్నారు. నాగిరెడ్డిపేట కేజీబీవీ పాఠశాలకు సివిల్ వర్క్సులో భాగంగా అదనంగా మూడు నూతన గదుల నిర్మాణం కోసం 48 లక్షల రూపాయలు మంజూరైనట్టు ఆమె తెలిపారు. ఈ నూతన గదుల నిర్మాణం పూర్తయితే, వచ్చే విద్యా సంవత్సరం నుంచి నాగిరెడ్డిపేట కేజీబీవీ పాఠశాల స్థాయిని ఇంటర్మీడియట్ స్థాయికి అప్ గ్రేడ్ చేసి ఇంటర్ మీడియట్ తరుగతులు ప్రారంభంకానున్నాయని ఆమె తెలిపారు. అనం తరం ఆమె పాఠశాల టీచర్లకు విద్యా బోధన గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి గీత పాల్గొన్నారు.

నేడే పొలాల అమావాస్య

- ● ఎడ్లకు ఒక రోజు ముందు నుంచి బలమైన ఆహారం బెల్లం, పటిక వేస్తారు
- ● వాటి కాళ్లకు గజ్జెలు, నెమలి పింఛంతో అలంకరిస్తారు
- ● ఆడపిల్లల చేతుల మీదుగా ఎడ్లకు పెళ్లి


బసవన్నల(ఎడ్లు) అలంకరణ కోసం సామగ్రి కొనుగోలు చేస్తున్న రైతులు


దుకాణాలలో మట్టి ఎడ్లను విక్రయిస్తున్న వ్యాపారులు

మద్నూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దున ఉన్నటువంటి గ్రామాల్లో పొలాల అమావాస్య పండుగను జరుపుకోవడానికి రైతులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆనవాయితీగా వస్తున్న ఈ పండుగను శ్రావణమాసంలో వచ్చే చివరి అమావాస్య రోజున జరుపుకోవడం ఆనవాయితీ శుక్రవారం అమావాస్య రావడంతో పండుగను జరుపుకోవడానికి రైతులు ఏర్పాట్లను చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గానికి సరిహద్దు ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ఉండడంతో ఈ ప్రాంతం రైతులు పొలాల అమావాస్య పండుగను జరుపుకునే ఆనవాయితీ ఉంది. ఆరుగాలం కష్టపడి అహర్నిశలు పంటలు పండిస్తూ దేశానికి అన్నదాతలుగా నిలుస్తున్న రైతులు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. రైతులు పరోపకారులు తమకు మేలు చేసిన ఏ ఒక్కరిని మర్చిపోకుండా మనుషులైనా మూగజీవాలైన రైతుల ప్రేమలో మార్పు కనిపించదు. శ్రావణ మాస చివరి రోజున వచ్చే అమావాస్య రోజున వచ్చే పొలాల అమావాస్య పండుగకు ఒక రోజు ముందు తమ నేస్తాలైన ఎడ్లతో ఎలాంటి పనులు చేయించకుండా వాటికి కావాల్సిన మేతతో పాటు బెల్లం , పటిక పదార్థాలను తాగించి సంతోషంగా ఉంచుతారు. పండుగ రోజు ఉదయాన్నే తమ వద్ద ఉన్న పశువులన్నింటిని వాగుల్లో, చెరువుల్లో లేదంటే ఇంటి వద్దనే వాటికి శుభ్రంగా స్నానం చేయిస్తారు. ఆ తరువాత సాయంత్రం ఎద్దులకు జోళ్ళు (బాసింగాలు) నెమలిపించాలు, కాళ్లకు గజ్జలు ,మెడలో గంటలు వేసి అందంగా అలంకరిస్తారు. అలా అలంకరించిన వాటిని ఊరు చివరలో ఉన్న అంజనేయ స్వామి ఆలయం వద్దకు తీసుకువెళ్ళి ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి గ్రామములోని ఆంజనేయ స్వామి ఆలయం చుట్టు బసవన్నల (ఎద్దుల)తో ప్రదక్షణలు చేయించి ఆ తరువాత ప్రధాన వీధుల గుండా ఎడ్ల ప్రదర్శన చేయిస్తారు. ఇంటికి వెళ్లే ముందు గ్రామ సేవకుడు కట్టిన తోరణాన్ని తొలగించే కార్యక్రమం నిర్వహిస్తారు. గ్రామంలోకి అడుగుపెట్టి రైతులు తమ ఇంటికి వచ్చిన ఆడబిడ్డల చేతుల మీదుగా గోమాత, బసవన్నలకు కలిపి పెళ్ళి నిర్వహిస్తారు. వాటికి తమల పాకులలో నైవేద్యం పెట్టి తినిపిస్తారు. ఆ తర్వాత తమ చుట్టుపక్కల బంధుమిత్రులతో కలిసి భోజనాలు చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలాల అమావాస్య పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని మార్కెట్లో పండగ వాతావరణం కనిపిస్తుంది. రైతులు ఎద్దులకు కావాల్సిన సామాగ్రి గంటలు, జోళ్ళు, రంగు డబ్బాలు, కలర్ పేపర్స్ కొనుగోలు చేస్తుండడంతో మార్కెట్ సందడిగా కనిపిస్తుంది.

ఎమ్మెల్యే కృషితో పంట పొలాల నుంచి తగ్గిన నీరు


మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్

నాగిరెడ్డిపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో మంజీరా నీటి వల్ల ముంపుకు గురైన పంటలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి వల్ల నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి దిగువకు భారీగా నీటిని విడుదల చేయడంతో ముంపుకు గురైన పంటల నుంచి నీరు తగ్గిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఆయన గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా సింగూరు ప్రాజెక్టు నుంచి భారీగా నీటి విడుదల కావడంతో మంజీరా నది పరివాహక ప్రాంతంలోని మండలంలోని వివిధ గ్రామాల్లో వరి పంటలు నీట మునగగా, విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే స్పందించారని, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి మండల రైతుల పరిస్థితిని వారికి వివరించి ఆదివారం రాత్రి నుంచే నిజాంసాగర్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయించారని ఆయన తెలిపారు. బుధవారం మండలంలో వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించి నీట మునిగిన పంటలను పరిశీలించి నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి 75 వేల క్యూసెక్కుల నీరు కిందికి విడుదల జరుగుతుండడంతో, రాష్ట్ర నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ తో మాట్లాడి లక్ష క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదల చేయించి నట్లు దీంతో నీట మునిగిన వరి పంట పొలాల నుంచి నీరు తగ్గి పంటలు తేలు తున్నట్టు ఆయన తెలిపారు. నీటి ముంపు వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించడానికి ఎమ్మెల్యే తీవ్ర కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మంజీరా నీటి వల్ల పంటలు ముంపుకు గురై రైతులకు తీవ్ర నష్టం జరిగిం దని, పంట నష్టపోయిన రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి నష్టపరి హారం చెల్లించలేద న్నారు. ప్రస్తుతం మండలంలో పంట నష్టపోయిన రైతు లకు ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు కోరడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ తుమ్మెద సొసైటీ మాజీ అధ్యక్షుడు రామ చంద్రా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవులు, షౌహెద్, ఇమామ్, సుధాకర్, లక్ష్మణ్ ఠాగూర్, పర్వత్ రావు, సురేందర్ గౌడ్, శ్రీరామ్ గౌడ్, నారాయణరెడ్డి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వర్షాల ప్రభావం.. జాగ్రత్తలతో సమస్యలు దూరం


విజయ్ కుమార్

రుద్రూరు,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌లో అధిక వర్షాల ప్రభావం వల్ల వివిధ పంటలలో పలు రకా ల జాగ్రత్తలు పాటిస్తే మేలని రుద్రూరు కృషి విజ్ఞాన కేం ద్రం శాస్త్రవేత్త విజయ్‌కుమార్ సూచించారు. వరి, మొక్క జొన్న, సోయా చిక్కుడు, పసుపు, పత్తి, కంది, కూరగా యల పంటల్లోమురుగు నీరు బయటకి పోయే విధంగా చర్యలు తీసుకోవాన్నారు. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, సోయా చిక్కుడు, పత్తి, కంది, పసుపు, ఇతర కూరగాయలు సాగు చేస్తున్న పొలాల్లో మురుగు నీటి కా లువలను చేసుకోవాలని సూచించారు. అన్ని పంటలలో రసాయనలు పిచికారి చేయడం, ఎరువులు వేయడం వాయిదా వేసుకోవాలని తెలిపారు.

రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం ఇవ్వాలి

● జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే


నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే

మద్నూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు వచ్చి జుక్కల్ నియోజకవర్గలో వానాకాలం పంటలు దెబ్బతిన్నాయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మాంత్ షిండే డిమాండ్ చేశారు. గురువారం ఉమ్మడి మద్నూర్ మండలం లోని ఆయా గ్రామాలలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలిం చి రైతులతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో రైతులు నష్టపోవడంతో చేతిలో చిల్లి గవ్వలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పంట పెట్టుబడి సహాయం కింద రైతుబంధును అందించేవారని ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని మండిపడ్డారు. రైతులకు అందించాల్సిన రైతుబంధును నాలుగు సీజన్లకు గాను ఎకరానికి రూ. 30 వేల రూపాయలను అందించాల్సి ఉండగా రూ. 11 వేలు అందించిందని, మిగతా ఎకరాకు 19 వేల రూపాయలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, గుర్తు చేశారు. అధికారులకు ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎమ్మెల్యేగత నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షానికి నియోజకవర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా ప్రాజెక్టు లలో ఎగువ భాగం నుండి వరద నీరు వచ్చి చేరడంతో నిజాంసాగర్, కౌలాస్ నాలా వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో బిచ్కుంద మండలంలోని షట్లూరు గ్రామం లో ముగ్గురు గొర్రెల కాపరులు, ఒక రైతుతో పాటు 656 గొర్రెలను ప్రాణాలతో రక్షించిన అధికారులకు, రెస్క్యూ టీం సభ్యులకి ధన్యవా దాలు తెలిపారు. ఆయనతోపాటు మద్నూర్ మాజీ సర్పంచ్ ధరాస్ సురేష్, సింగల్ విండో మాజీ చైర్మన్ విజయ్, సీనియర్ నాయకులు కంచన హనుమాన్లు, కాశీనాథ్ పటేల్ రైతులు ఉన్నారు.

డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ మరమ్మతులు

- ● వందలాది కూలీలతో ట్రాక్ మరమ్మతులు, చెట్ల తొలగింపు
- ● రైల్వే బుకింగ్‌లో నూతన పరికరాల ఏర్పాటు


మరమ్మతులు చేస్తున్న రైల్వే కూలీలు


చెట్లను తొలగిస్తున్న రైల్వే కూలీలు

డిచ్‌పల్లి, 21 ఆగస్టు (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రత్యేక చొరవతో జిల్లా కంద్రానికి 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ మరమ్మతులు జోరుగా సాగుతున్నాయి. గేటు మరమ్మతులతో పాటు రైల్వేట్రాక్ మరమ్మతులను వందలాది మంది కూలీలతో రేయింబ వల్లు అధికారులు చేయిస్తున్నారు. అంతేకాకుండా టికెట్ బుకింగ్ కౌంటర్ తొలగించి నూతన పరికరాలను అమర్చుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ప్రయాణికులు ఎట్టకేలకు పనులు ప్రారంభంకావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో ఎన్నో ఏళ్లుగా పెరిగిపోయిన చెట్లను తొలగిస్తూ పనులను పూర్తి చేస్తున్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ


బోర్డు లేని ప్రైవేట్ పాఠశాల ఇదే..

జుక్కల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండల కేంద్రం లో ప్రైవేట్ పాఠశాలలకు బోర్డులు పెట్టకుండా యజమాన్యం పిల్ల లను అడ్మిషన్లు చేయించుకుని విద్యాబుద్ధులు నేర్పు తామం టూ ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారు ప్రైవేట్ పాఠశాల ఏర్పా టు చేసుకొని ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు అడ్మి షన్లు తీసుకొని విద్యను వ్యాపారంగా మలుచుకుని తల్లిదండ్రుల వద్ద డిజిటల్ విద్యా నేర్పుతామంటూ మాయ మాటలు చెప్పి డబ్బులు వసూలకు పాఠశాల యజమాని తెరలేపింది. పాఠశా లలో టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ విక్రయిస్తూ నిబంధ నలకు వ్యతిరేకంగా సంపాదన లక్ష్యంతో విద్యా పేరు చెప్పి వ్యా పార మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని జుక్కల్ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో బుక్స్ యూనిఫామ్స్ విక్రయించవద్దని నిబం . దన ఉంది. అదేవిధంగా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో నిరుపేదల కొంతమంది పిల్లలకు ఉచిత విద్య బోధించాలని నిబంధన ఉంది .నిరుపేద పిల్లలకు అడ్మిషన్లు ఇచ్చి వారికి విద్య బోధన చేయాలి, ఇట్టి నిబంధన ప్రైవేట్ పాఠశాల యజమాన్యం తుంగలో తొక్కి రికార్డులకు ఉచిత ఉచిత విద్య బోధన 24 శాతం పిల్లలకు అడ్మిషన్ ఇచ్చినట్టు రాసుకుంటారు. కానీ అమలు చేయలేరు. చిన్న వయసు పిల్లలకు డిజిటల్ బోధన పేరుతో బస్తా నిండా పుస్తకాలు కొనుగోలు చేయాలని కథలు చెబుతూ తల్లిదండ్రులకు మభ్యపెడుతూ విద్యార్థుల వీపుపై పుస్తకాల బరువు మోస్తున్నారు తప్ప విద్యా బోధన సరిగా జరగడం లేదని పలువురు మేధావులు పేర్కొన్నారు. జుక్కల్ మండలం గుండూర్‌కు వెళ్లే దారిలో మెయిన్ రోడ్డుపై ప్రైవేట్ పాఠశాల ఉన్నప్పటికీ యజమాన్యం బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో పలు విమర్శలకు దారితీస్తుంది. విద్యాశాఖ ఉన్నత అధికారులు రోడ్డుపై వెళ్లిన తమ పాఠశాలకు తనిఖీ చేయవద్దని ఉద్దేశంతో బోర్డు పెట్టకపోవడం యజమానం ఆలోచన ఉండొచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి జుక్కల్ మండలం దూరంగా ఉండడంతో విద్యాశాఖ అధికారులు నిఘా లేకపోవడంతో అధికా రుల నిర్లక్ష్యాన్ని ఆసరా చేసుకొని ప్రవేట్ పాఠశాలల యజమా నులు వారికి ఇష్టం వచ్చినట్టు ఫీజులు వసూలు చేస్తున్నట్లు మండల ప్రజలు బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. జుక్కల్ మండల ప్రజలు అమాయకులు కావడంతో పాఠశాల యజమాని చెప్పిన మాటలకు తల ఊపి ఫీజు డబ్బులు కడుతున్నామని పలువురు తల్లిదండ్రులు మేధావుల ముందు చెప్పుకొని ఆవేదన చెందారు. విద్యాశాఖ ఉన్నత అధికారులు స్పందించి పాఠశాలకు బోర్డు ఏర్పాటు చేసి నిబంధనల మేరకే ఫీజు వసూలు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు.

విచారణ జరిపి అధికారులకు నివేదిక పంపుతాం

జుక్కల్ మండల కేంద్రంలో గుండూరుకు వెళ్లే దారిలో ప్రైవేట్ పాటశాలకు బోర్డు ఏర్పాటు చేయకుండా యజమాని విద్యార్థులకు అడ్మిషన్ తీసుకుని విద్యా బోధన చేస్తున్న పాఠ శాల యజమానిపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని మండల విద్యాధికారి తిరుపతయ్య పేర్కొన్నారు.

- తిరుపతయ్య, మండల విద్యాశాఖ అధికారి


రూరల్ ఎమ్మెల్యేను అభినందిస్తున్న ఉర్దూ అకాడమీ చైర్మన్

రూరల్ ఎమ్మెల్యే నూతన చాంబర్ ప్రారంభం

నిజామాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నూతన చాంబర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే చాంబర్‌లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాల ప్రజలు నిత్యం వందలాది సంఖ్యలో క్యాంపు కార్యాలయానికి వస్తుండటంతో ప్రస్తుతం ఉన్న కార్యాలయం సరిపోవడం లేదనే ఉద్దేశ్యంతో నూతనంగా ఎమ్మెల్యే చాంబర్‌ను ఏర్పాటు చేశారు. ఈమేరకు గురువారం రూరల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ఆయనను కలిసి అభినందించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్‌తో పాటు గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, తదితరులు ఆయనను కలిసి అభినందించారు.

బీజేపీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతపార్టీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీ ధర్మపురి అర్వింద్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీ అనుమతితో నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించింది. జిల్లా అధ్యక్షుడిగా ఇదివరకే దినేష్ పటేల్ కులచారి ఉండగా, ఉపాధ్యక్షులుగా నక్క రాజేశ్వర్, రాచందర్, బంటు రాము, సురేందర్, పాలెపు రాజు, ప్రధాన కార్యదర్శులుగా పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీనివాస్ రెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్యదర్శులుగా అనిల్, నర్సారెడ్డి, గోపి, రాధ, కవిత, కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి, ఆఫీస్ సెక్రెటరిగా బద్దం కిషన్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా శ్రీధర్, మీడియా కన్వీనర్‌గా పుట్ట వీరేందర్, ఐటీ ఇన్‌చార్జిగా పిల్లి శ్రీకాంత్‌ను నియమించారు. నూతన కార్యవర్గ నియామకానికి సహకరించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా కోర్ కమిటీ సభ్యులకు, సీనియర్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

పీజీ పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిజిస్ట్రార్ యాదగిరి

డిచ్‌పల్లి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో ఐదవ రోజు జరుగుతున్న ఎం.ఏ/ఎంకాం/ఎం.ఎస్సీ/ఎంబీఏ/ఎల్.ఎల్.బి/ ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షలను గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం జరిగిన పరీక్షకు 1867 మంది విద్యార్థులకు గాను 1787 మంది విద్యార్థులు హాజరయ్యారు. 80 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన బి.ఎడ్/ బి.పిఎడ్ పరీక్షకు 1359 మంది విద్యార్థులకు గాను1327 మంది విద్యార్థులు హాజరయ్యారు. 32 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు. ఈ తనిఖీలో కళాశాల ప్రిన్సిపల్ డా.ప్రవీణ్ మామిడాల, వైస్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మణ్ చక్రవర్తి, అడిషనల్ కంట్రోలర్ బి సాయిలు, డైరెక్టర్‌డా.పున్నయ్య తదితరులు ఉన్నారు.

నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

● సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి ప్రజలను అనారోగ్యాల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ నగరకమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ రవిబాబుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి కె.గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, పార్టీనగర నాయకులు విఠల్, గంగాధర్, కిరణ్, అముల్య, సాయిలు, సాయివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌గా రవీంద్రసాగర్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం కార్యాలయంలోని ప్రతి విభాగాన్ని పర్యవేక్షించి పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులను పరిచయం చేసుకున్నారు. నగర పాలక సంస్థ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అన్నారు.

'మార్వాడిలకు రక్షణ కల్పించాలి'

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా మార్వాడిల గో బ్యాక్ అంటూ శుక్రవారం తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మార్వాడిలకు రక్షణ కల్పించాలని మార్వాడి సంఘం నాయకులు ఏసీపీ రాజవెంకట్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. పవన్‌ముందడ, వల్లభ్, ఓంనారాయణ్, భగవాన్, అనిల్, తదితరులున్నారు.

భలే మంచి చౌక బేరం

● రూ.10కే డ్రెస్ అని ప్రచారం.. ఎగబడిన జనం

ఆర్మూర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కొందరు దుకాణాల నిర్వాహకులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి సోషల్ మీడియాలో డిస్కౌంట్ల పేరిట ప్రచారాలు చేస్తున్నారు. మరికొందరు ఫేమస్ కావాలని రూ.5కు షర్టు, రూ. 10కి డ్రెస్ అందిస్తామని ప్రచారం చేస్తున్నారు. దీంతో ప్రజలు దుకాణాలకు పరుగులు పడుతున్నారు. తాజాగా ఆర్మూర్ లో ఓ వ్యక్తి రూ.10కే డ్రెస్ అందిస్తామని ఆఫర్ పెట్టాడు. పట్టణంలోని ఆర్కే కాంప్లెక్స్ వెనక గల ఫంకీ బాయ్స్ డ్రెస్సెస్ షాపులో ఈ ప్రత్యేక ఆఫర్ ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీంతో పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి యువకులు భారీగా దుకాణానికి చేరు కున్నారు. ఈ క్రమంలో షాపు ఎదుట భారీగా ప్రజలు బారులు తీరడంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. షాపు ఎదుట భారీగా జనం ఉండడంతో పోలీసులు రంగంలోకి దిగారు. షాపు యజమానిని అదుపులోకి తీసుకున్నారు

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నప్పుడే ఎలాంటి రోగాలు దరిచేరవని జిల్లా జైలు సూపరింటెండెంట్ దశరథం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సారంగపూర్ జైలులో ఖైదీలకు నిర్వహించిన టీబీ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాట్లాడారు. టీబీ గురించి ఖచ్చితంగా తెలుసుకొని లక్షణాలు అవి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఖైదీలకు వివరించారు. రెండు రోజుల నుంచి టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా ఖైదీలకు క్యాంప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా టీబీ అధికారి డాక్టర్ అవంతి, జైలు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దినేష్, జిల్లా టీబీ, హెచ్ఐవీ కోఆర్డినేటర్ రవిగౌడ్, డీపీసీ లక్ష్మణ్, సూపర్ వైజర్ స్రవంతి, వైద్య, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వరుడి కల్యాణోత్సవం

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): భక్తుల శివనామస్మరణతో నీలకంఠేశ్వరుడి కల్యాణం వైభవోపేతంగా సాగింది. గురువారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయ అర్చకులు నీలేష్‌కులకర్ణి, శేఖర్‌లు కల్యాణ వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీరాంరవీందర్‌గుప్త, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శంభులింగేశ్వరాలయంలో...

నగరంలోని శంభులింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల విగ్రహాలను ఉంచి వేదపండితులు పశుపతిశర్మ, ఉమామహేశ్వర శర్మ వేదమంత్రాలు పఠించగా అర్చకులు దేవశర్మ కళ్యాణతంతును జరిపారు.


శంభులింగేశ్వరాలయంలో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి రాములు, ఆలయ చైర్మన్, పాలక మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

పంటలకు సాగునీరు అందించాలి

● దత్తాపూర్ గ్రామ చౌరస్తా వద్ద రైతుల రాస్తారోకో

డొంకేశ్వర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): దత్తాపూర్ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ రైతులు దత్తాపూర్ గ్రామ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనధికారికంగా ఎన్నుకోబడి లిఫ్ట్ చైర్మన్ నీటి విడుదలకు సహకరించడం లేదని రైతులు ఆరోపించారు. దత్తాపూర్ లిఫ్ట్ పరిధిలోని రైతులు ఆందోళనకు దిగారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటల సాగు చేస్తే పంటలకు నీరు అందక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోయారు. లిఫ్ట్ నీళ్లను విడుదల చేయాలని నినాదాలు చేశారు. పెద్ద చెరువు, కుంట చెరువుకు సుమారు 1200 ఎకరాలు ఆయకట్టు ఉందని అడపదడప వర్షాల వల్ల పంటలను సాగు చేస్తున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోకుండా అధికారులు చూడాలని రైతులు కోరారు. దాదాపు గంటపాటు రోడ్డుపై బైఠాయించి రైతులు ధర్నా నిర్వహించారు. ధర్నా చేస్తున్న రైతుల వద్దకు లిఫ్ట్ మాజీ చైర్మన్ సుంకరి రాజు చేరుకొని ధర్నాను విరమింపచేశారు. ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసి పంటలకు, చెరువులు నింపుతామని రైతులకు ఆయన హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.


దత్తాపూర్ చౌరస్తా వద్ద ధర్నా చేస్తున్న రైతులు

ఎస్సారెస్పీ గేట్ల మూసివేత

● ప్రాజెక్టులోకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో



మెండోర, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా ఇన్‌ఫ్లో పెరగడంతో 18వ తేదీ నుంచి ప్రాజెక్టు గేట్ల ద్వారా గోదావరిలోకి మిగులు జలాలను విడుదల చేశారు. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో ప్రాజెక్టు గేట్ల ద్వారా కాకతీయ, ఎస్కేప్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. గురువారం ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో తగ్గడంతో ప్రాజెక్టు గేట్లను మూసివేసినట్లు ప్రాజెక్టు ఈఈ చక్రపాణి తెలిపారు. ఉదయం ప్రాజెక్టులోకి లక్షా 20వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో 1 గేట్ ద్వారా 2800 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద తగ్గు ముఖం పట్టడంతో ప్రాజెక్టు గేట్లను మూసివేశారు. సాయంత్రం ప్రాజెక్టులోకి 80వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుండి ఎస్కేప్ 5 గేట్ల ద్వారా 1500 క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 6500 వేల క్యూసెక్కుల, వరద కాలువ ద్వారా 20వేల క్యూసెక్కుల, సరస్వతి కాలువకు 500 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 232 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో పోతుందని ఈఈ తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగుల (80 టీఎంసీలు)గురువారం సాయంత్రానికి 1090.00 అడుగుల (78టీఎంసీల) నిల్వ ఉందని ఈఈ తెలిపారు.

నేటి నుంచి నగరంలోని ఖలీల్‌వాడిలో వన్‌వే

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఖలీల్‌వాడిలో ట్రాఫిక్‌పై పోలీస్ కమిషనర్ సాయిచైతన్య డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో ఇండియాన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఖలీల్‌వాడిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి ఖలీల్‌వాడిలో వన్‌వే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా రాంగ్ పార్కింగ్, సెల్లార్ పార్కింగ్ విషయాలపై క్షుణ్ణంగా చర్చించారు. ప్రతి ఆసుపత్రికి సంబంధించిన వారు వారి పరిధిలో ఉన్నటు వంటి మెడికల్స్, పార్కింగ్ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, ఆక్రమణలు, అంబులెన్స్‌ల గురించి సంబంధిత డాక్టర్ల సూచనలు, సలహాలు విని భవిష్యత్తులో వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షుణ్ణంగా తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖలను సమన్వయపరుస్తూ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో రాజీవ్‌గాంధీ ఆడిటోరియం పెయిడ్ పార్కింగ్‌గా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో 24గంటల వరకు కారుకు 50 రూపాయలు, ఆటోకు 30 రూపాయలు, ద్విచక్ర వాహనానికి 20 రూపాయలు విధించడం జరుగుతుందన్నారు. సమావేశంలో అదనపు పోలీస్ కమిషనర్ బస్వారెడ్డి, డీఎంహెచ్‌వో రాజశ్రీ, అదనపు మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఐఎంఏ ప్రసిడెంట్ అజ్జశ్రీనివాస్, నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్‌అలీ, డాక్టర్లు విక్రమ్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీ సాయిచైతన్య

పాలకమండలి ప్రమాణస్వీకారం

హాజరైన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఆంజనేయ క్షేత్రంగా విరాజిల్లుతున్న గోల్‌హనుమాన్ దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు. నూతన పాలకమండలిలో చైర్మన్‌గా బండారు నరేందర్, ఎక్స్ అఫిషియల్ మెంబర్‌గా ఆలయ అర్చకుడు జయరాజ్ జోషి, డైరెక్టర్లుగా రామ్మోహన్, సుదీర్, లింగం, విజయ్ కుమార్, స్వప్న, జ్యోతిలచే దేవాదాయ శాఖ పరిశీలకురాలు కమల ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ గోల్‌హనుమాన్ దేవాలయం అతి పురాతనమైన మహిమగల దేవాలయం అని అన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశవేణు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి వేణు, నరాల రత్నాకర్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

తండాల్లో సంబురంగా తీజ్ పండుగ

సిరికొండ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గిరిజన తండాల్లో గురువారం తీజ్ పండుగను సంబురంగా జరుపుకొన్నారు. మండలంలోని వరజ్యాన్‌తండా, మీరిబాయి తండా, గోప్యనాయక్ తండా, చీన్యానాయక్ తండా, దూప్యతండా, జినిగ్యాల, తాటిపల్లి గ్రామ పరిధిలోని తండాల్లో గిరిజన యువతులు, మహిళలు తమ సంప్రదాయ బద్ధంగా జరుపుకొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

సిరికొండ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా నిర్మించుకోవాలని ఎంపీడీవో మనోహర్‌రెడ్డి లబ్ధిదారులను కోరారు. మండలంలోని చిన్నావాల్గొట్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శరణ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి గొల్ల ఎర్రన్న, మాజీ సర్పంచ్ బాదాల మహిపాల్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సాయరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రొండ్ల గోవర్దన్, బాజన్నగారి రమేష్ తదితరులు ఉన్నారు.

గణేష్ విగ్రహాల ముందు డీజేలు వద్దు

ఇందల్వాయి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని ఎస్సై సందీప్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో లౌడ్ స్పీకర్‌లను 10 గంటలలోపే వినియోగించుకోవాలని ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా గణేష్ మండలి నిర్వాహకులు చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరు అనుమతి తీసుకొని మండపాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండపాల నిర్వాహకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి

ధర్పల్లి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని దుబ్బాక గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల మంచి లాభాలు పొందవచ్చని తెలిపారు. ఎకరం వరికి అవసరమయ్యే నీటితో మూడు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ పంట నాటిన 4 సంవత్సరాల నుంచి ఎకరానికి 10టన్నుల వరకు దిగుబడి వస్తుందన్నారు. ప్రస్తుతం టన్నుకు రూ.18వేల ధర మార్కెట్‌లో ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు డ్రిప్ పరికరాలు సబ్సిడీ ద్వారా అందిస్తూ ఎకరానికి రూ.4200 చొప్పున సంవత్సరానికి, 4సంవత్సరాల వరకు రైతులకు ఆయిల్ పామ్ అంతర పంటల సాగుకు పెట్టుబడి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మధుసూదన్, స్నేహలత, ఆయిల్ పామ్ కంపెనీ క్లస్టర్ ఆఫీసర్ భూమేష్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రోటరి నగర్‌కు చెందిన నోముల రాజేశ్వర్ (17) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు 4వ టౌన్ ఎస్సై శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యువకుడికి చదువు విషయంలో తల్లిదండ్రులు మందలించడంతో యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. 10వ తరగతి ఫెయిల్ అయి సప్లిమెంటరీలో పాసైన రాజేశ్వర్ ఇంటర్ చదవాలని తల్లిదండ్రులు ఒత్తిడి తేగా తనకు చదువు ఇష్టం లేని యువకుడు తెలిపినట్లు తెలుస్తుంది. ఈ విషయంలో తల్లిదండ్రులకు రాజేశ్వర్‌కు మధ్య వాగ్వివాదం జరగడంతో మనస్తాపానికి గురైన రాజేశ్వర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది

పాత అధికారిపై... కొత్తగా ఆరా..

(5వ పేజీ తరువాయి)

ఆమెను మరో రెండేళ్ల పాటు జీడీసీవోగా కొనసాగించేందుకు అప్పటి డీఈవో సిఫార్సు చేయడం వివాదాస్పదం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆమెను మోపాల్ మండలంలోని ఒక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా నియమించారు. కానీ ఆమె పనిచేసిన కాలంలో సర్వశిక్ష అభియాన్ ఇంచార్జి ఎఫ్ఏవోగా, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఇంచార్జిగా అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. కొన్ని విద్యార్థి సంఘాలు నేరుగా ఆమెపై అప్పటి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం తీసుకోలేదు. ఆ పదవి నుంచి వైదొలిగి ఇప్పుడు ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమెను గత డీఈవో హయాంలో జరిగిన అవినీతిపై ఏసీబీ అధికారులు విచారించడం విద్యాశాఖలో చర్చనీయాంశమవుతుంది. అప్పుడు జరిగిన అవినీతి విషయంలో ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

బదిలీకి బ్రేక్..

(5వ పేజీ తరువాయి)

నియమించడంపై అధికార పార్టీ పెద్దలు సీడీఎంఏ కమీషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదే విషయాన్ని సీఎంతో పాటు సీఎం సలహాదారు వేంనరేందర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇక్కడికి బదిలీపై వస్తున్న యాదగిరిరావు గతంలో బీఆర్ఎస్ హయాంలో అప్పటి ప్రభుత్వ పెద్దలతో సన్నిహితంగా వ్యవహరించినట్లు ఆరోపణలను నగరానికి చెందిన కాంగ్రెస్ నేతలు ముఖ్య నేతల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నూతనంగా నియమించిన నగర కమిషనర్ బాధ్యతల స్వీకరణ వాయిదా పడినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో నగరానికి చెందిన సీనియర్ నాయకుడు, రాష్ట్ర స్థాయి పదవి కలిగిన నాయకుడు ముఖ్య నేతలతో మాట్లాడినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల బోధన్ మునిసిపల్ కమిషనర్ బదిలీ విషయంలోనూ సీడీఎంఏ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మరుసటి రోజే ఆయన బాధ్యతలు స్వీకరించారు. జిల్లాకు చెందిన అధికార పార్టీ నేతలను సంప్రదించకుండా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవడం వివాదాస్పదమవుతోంది. కాగా, విధుల్లో చేరడానికి కొత్త అధికారి కార్యాలయానికి రాగా ఉన్నతాధికారులు వారించడంతో వెనక్కి తిరిగి వెళ్లినట్లు సమాచారం.

రెచ్చిపోతున్న మిర్చి గ్యాంగ్

(5వ పేజీ తరువాయి)

పేకాట కేంద్రానికి వెళ్లేదారి మొదలుకుని పేకాట రాయుళ్ల అంత తెలుగువారే కావడం గమనార్హం.

ప్రత్యేక వాహనాల్లో తరలింపు

వివిధ ప్రాంతాల నుంచి ఆడేందుకు వచ్చే పేకాట రాయుళ్లు పోతంగల్‌లోని వివిధ ప్రాంతాలలో తమ ద్విచక్ర వాహనాలను నిలిపివేస్తారు. అక్కడి నుంచి ప్రత్యేకమైన వాహనాలలో మిర్చిగ్యాంగ్ పేకాటరాయుళ్లను మహారాష్ట్ర సరిహద్దులోని పేకాట అడ్డాకు చేరుస్తుంది. అక్కడే అన్ని వసతులు ఉంటాయి. కనీసం లక్ష రూపాయలు లేనిదే ఈ పేకాట అడ్డాలోకి చేరే పరిస్థితులు లేవు. ప్రతిరోజు లక్షలాది రూపాయలు ఈ పేకాట అడ్డాలో చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది.

శోభాయాత్ర దారి పరిశీలన

(5వ పేజీ తరువాయి)

అంతరాయం కలుగకుండా చూడాలని సూచించారు. కేబుల్ వైర్లు తొలగించి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి గణేష్ శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట నుడా చైర్మన్ కేశవేణు, వ్యవసాయ కమిటీ సభ్యుడు గడుగు గంగాధర్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు

● డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి

ధర్పల్లి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఇటీవల గవర్నర్, ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా డాక్టరేట్ పొందిన రాంచందర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజనీతి శాస్త్రంలో అధ్యాపకుడిగా పని చేసి పీహెచ్‌డీ పూర్తి చేసిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కష్టపడి చదివితే ఏ స్థాయిలో ఉన్నా ఉన్నత స్థాయికి వెళ్లవచ్చని పేర్కొన్నారు. పోలిటిక్స్ ఆఫ్ లీడర్ షిప్ అనే పై వెంకటేశ్వర్లు మార్గదర్శకత్వంలో పరిశోధన చేసినందుకు రాంచందర్‌కు డాక్టరేట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీరాం, ప్రభాకర్, రవిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, కుమారస్వామి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రగతిని సాధించాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మానసిక దివ్యాంగులు పాఠశాల విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రగతిని సాధించాలని జిల్లా సంక్షేమ అధికారి రసూల్‌బీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మారుతీనగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ స్థాయి యోగాలో పాల్గొని జిల్లాకు మంచి కీర్తిని తెచ్చారని అన్నారు. ఒకసర్వేలో 80శాతం మంది పిల్లలు పుట్టగానే ఏడవలేదని ఆ పిల్లల్లో ఏదో లోపం ఉందని గమనించి వారికి స్టిమిలేషన్ ఇచ్చినట్లయితే వారికి కావాల్సిన శిక్షణ ఇచ్చిన వారిలో వైకల్యాన్ని తగ్గించడానికి వీలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

సినిమా గైడ్


దేవి : మహావతార నరసింహా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కూలీ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : పరదా (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: వార్-2 (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : మేఘాలు చెప్పిన ప్రేమ కథ (11.00)
: కూలీ (1.20, 4.30, 10.20)
: యూనివర్సిటీ పేపర్ లీక్ (7.40)
స్క్రీన్-2 : పరదా (11.00, 4.40, 10.40)
: వార్-2 (తెలుగు) (1.30, 7.25)
స్క్రీన్-3 : యూనివర్సిటీ పేపర్ లీక్ (1.40)
: మహావతార్ నరసింహా (4.30, 7.30)
: మేఘాలు చెప్పిన ప్రేమ కథ (10.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1 : మహావతార నరసింహా (11.00, 1.50, 4.40)
: పరదా (7.30) : వార్-2 (10.30)
స్క్రీన్-2 : కూలీ (10.00) : పరదా (1.30) : వార్-2 (4.30)
: మహావతార నరసింహా (8.05, 10.55)
స్క్రీన్-3 : వార్-2 (హిందీ) (11.15, 2.50, 6.25, 10.00)
స్క్రీన్-4 : బన్ బటర్ జామ్ (10.10)
: మేఘాలు చెప్పిన ప్రేమ కథ (1.15)
: పరదా (4.20) : కూలీ (7.20, 10.50)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.101,100	రూ.93,300	రూ.1200

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.160	రూ.200	రూ. 220
వెన్‌కాబ్(కిలో)	రూ.165	రూ.205	రూ. 225

